# పెళ్ళికో పిల్లతల్లి

- సూర్య ప్రసాదరావు

"గురువుగారూ! విన్నారా ఈ ఎనిమిదవ వింత!" హడావిడిగా సుబ్బారావు పేపర్‌తో ఆఫీసులోకి వచ్చాడు. పేపర్‌తో సుబ్బారావు వచ్చాడంటేనే ఆఫీసంతా ఓ విశేషం!

అటువంటిది కామెంట్రీతో వస్తే...మరీ విశేషం!

"ఏమిటోయ్...సుబ్బారావ్! యింతకూ ఆ వింత, ఆ హడావిడెందుకు? కూర్చుని తాపీగా చెప్పు" ఎదురుగా వున్న కుర్చీని చూపించి మరీ అన్నాను.



"హడావిడి చేయాల్సిన అవసరమే మాస్టారూ! పెళ్ళి కావాల్సిన వాళ్ళంతా, ముఖ్యంగా ఈ ప్రకటన విని తీరాలి. ఈ రోజు పేపర్‌లో వింత వివాహ ప్రకటన! అందరూ వినాలి. యువర్ అటెన్షన్ ప్లీజ్..." ఒక్క క్షణం 'గాప్' యిచ్చి మరీ సుబ్బారావు అందుకున్నాడు.

"అందమైన వధువు కావలెను. కులము పట్టింపు లేదు. వయస్సు ముప్పై సంవత్సరములు దాటరాదు. పేద యింటి పిల్లయినా ఫరవాలేదు. ముఖ్యమైన అర్హత. పిల్లవాడి తల్లై వుండుట...వితంతువైనా కావచ్చు. విడాకులు పుచ్చుకున్న స్త్రీ అయినా ఫరవాలేదు. నెలకు రమారమి పదిహేను వందలు సంపాదించే ఆకర్షణీయమైన వరునకు..."

అందరి ముఖాలు పరిశీలిస్తున్నా...

కెనాల్ వారు ప్రారంభించిన ఓ ప్రాంతీయ ఆఫీసు అది. కెనాల్ త్రవ్వకం పూర్తి అయిన వెంటనే ఎత్తివేసేది కనుకనే కొద్ది స్టాఫ్... ఆరుగురు ఎల్డీలు, ముగ్గురు యూడీలు, ఓ టైపిస్ట్...ఓ మానేజర్...బాస్ గారి ఛాంబర్‌లో ఇ.ఇ.గారు నేను అప్పుడప్పుడూ సైటు నుండి వచ్చే వాడిని...మిగిలిన ఇంజనీర్లు సైటు మీద...అందరికీ ఓ కాంటీన్...

ముప్పైఆరు వసంతాల నుండీ బ్యాంక్ బాలెన్స్‌తో...బ్యాక్ కారుతో వచ్చే వసంతం కోసం ఎదురు చూచి విసిగి వేసారి పోయిన యు.డి. వసంత గ్రీష్మంలోని మందారంలా సుబ్బారావునే చూస్తోంది.

తన వయస్సు దాచిపెట్టాలని విఫల ప్రయత్నం చేసే టైపిస్ట్ మందాకిని తన కలల రేనికోసం రేయీ పవలూ సలవరిస్తూనే వుంటుంది. ఆమె చూపు ఎదురు చూపూ...ఎప్పుడూ వరుని కోసమే...ఇప్పుడు సుబ్బారావు మీద...

"నా జుట్టు నెరిసిపోతుందంటారా సార్! ఇది బాల నెరుపు...నా వయసు ఎంతో లేదు సార్" అంటూ పదేళ్ళుగా చెప్పుకుంటున్న మన్మథరావుకు తాను కోరుకున్న రతీదేవి అడ్రస్ దొరకడం లేదు. అప్సరస అందంతో, లక్ష్మి కళతో ఆమె ఆచూకీ అందడం లేదు.

ముదిరిపోయిన ముఖానికి యింత మేకప్ పట్టించి "నేనింకా బాలాకు మారుణ్ణనే" యుడి. కుమారస్వామి తనకు కావలసిన వల్లీకుమారి తటస్థపడక తల్లడిల్లిపోతున్నాడు. ధన కనక వస్తు వాహనాలతో ఆమె ఎదురవ్వడం లేదని...

"కనుక...డియర్ ఫ్రెండ్స్! క్రొత్త పెళ్ళికుమారునిగా నాదొక సలహా...త్వరగా ఓ యింటి వారవండి..." మేనేజర్ రాకపోతే సుబ్బారావు వాక్ప్రవాహం సాగేదో...లేదో...రభస మొదలయ్యేదో...

ఎవరి సీట్లలో వాళ్ళు ఒద్దికగా కూర్చున్నారు.

ఆఫీసంతా నిశ్శబ్దం అలముకుంది.

లంచవరుకే మళ్ళీ ఊపిరాడింది.

"నీతో మాట్లాడాలోయ్ సుబ్బారావు" అంటూ అతని భుజం మీద చేయి వేసి స్టాఫ్ నుండి దూరంగా కాంటీన్ వైపు తీసుకువెళ్తుంటే ఎదురుపడ్డాడు జే.ఇ. 'అన్నయ్య'.

"హలో! హౌ డూ యూ డూ...బావున్నారా... కులాసానా..." నిండుగా నవ్వుతూ అందరినీ పలకరిస్తుంటే...

"అలా కాంటీన్ వైపు రాకూడదూ! సర్దాగా మాట్లాడుకోవచ్చు" ఆహ్వానించా.


"సారీ యార్! ఇప్పుడే లంచయింది. అదీగాక అర్జంటు పనుంది. మళ్ళీ కలుద్దాం...వస్తా...బై... బై..." టా టా చెప్పి వెళ్ళిపోయాడు.

చిరుజల్లు ఆహ్లాదంగా కురిసి వెలిసినట్లయింది.

ఎప్పుడూ సర్దాగా నవ్వుతూ, త్రుళ్ళుతూ, నవ్విస్తూ అందరినీ పలకరించే 'అన్నయ్య' క్వాలిఫికేషన్స్...నలగని బట్టలు, టకప్, చెదరని జుట్టు...క్వాలిటీస్... ఎదుటి మనిషిని ఆకర్షించే వాక్చాతుర్యం, ఫ్రాంక్‌నెస్...

"గురువుగారూ! నిజంగా 'అన్నయ్యను' చేసుకోగలిగే అమ్మాయిదేనండీ...అదృష్టం! ఆ పర్సనాలిటీ, ఆ హుందాతనం పదిమందిలో వున్నా పట్టేస్తుంది గదండీ. ఇంతకీ ఎవరో...అన్నయ్యను కట్టుకునే అదృష్టవంతురాలు."

"నిజమే...సుబ్బారావ్! మార్కెట్లో వున్నట్లు




న్నాడు... ట్రై చేయరాదూ..."

"మనదాకా వస్తాదటండీ...ఆయన తాహ తెంత? మన తాహతెంత?"

"తప్పేముంది సుబ్బారావ్! అవకాశాలన్నీ చెప్పి రావుగా..."

"కానీ...కాంటేస్ట్ వచ్చేసింది గురువుగారూ... రండి...అలా కూర్చుందాం"

కూర్చుంటుంటే...కనిపించింది...ఆ రోజు పేపరే! ప్రకటనల పేజీ చూస్తుంటే...కనిపించింది... వింత వివాహ ప్రకటన!

"ఇదీ! గురువుగారూ! ప్రకటన. 'పెళ్ళికో పిల్లతల్లి కావాలట! ప్రపంచ జనాభాకు ఉడుతా భక్తిగా భారీ ఎత్తున తన వంతు సహాయం చేస్తున్న మన సంతాన భారతదేశంలో... 'యిద్దరుంటే ముద్దు...మూడో సంతానం వద్దు' అనే భారత దేశంలో...ఉదయం లేచిన దగ్గరనుండి కుటుంబ నియంత్రణ ప్రకటనలను అవకాశం వచ్చినప్పుడల్లా ఆకాశవాణి వినిపించే మన దేశంలో కూడా ఈ వింత వివాహ ప్రకటన ఎంత విచిత్రం...ఎంత విచిత్రం" ఉపన్యాస మివ్వటానికి ఉపక్రమించబోతున్న సుబ్బారావుతో...

"ఓ కథ చెప్పనా..." అన్నా వెంటనే.

కథలంటే చెవి కోసుకునే సుబ్బారావు తత్వాన్ని ఎక్స్ప్లాయిట్ చేయాలనిపించింది.

సుబ్బారావు 'ఊ' అనకముందే మొదలుపెట్టా.

"అనగనగా ఓ రాజు...ఒక రాణి. వాళ్ళకు యిద్దరే పిల్లలు. యిద్దరూ యువరాజులే! ఆకాశవాణీ, దూర దర్శన్ వోరు తెరవక ముందే ప్రకృతే వారికి కుటుంబ నియంత్రణ ప్రసాదించింది. అందువల్ల ప్రభుత్వం రెండు ఇంక్రిమెంటులు మంజూరు చేయలేదు. రాజా వారు తీసుకోలేదు.

పెద్ద యువరాజావారు రోజూ నీట్‌గా డ్రెస్ చేసుకొని, టక్ చేసుకొని, పెద్ద 'టి' చెక్క నొకదానిని పట్టుకొని కాలేజీకి వెళ్ళడం మధుకు చిన్నతనం నుండి జ్ఞాపకం. చిన్న యువరాజావారు మధు వయసువారు. స్కూల్‌లోనే చదువుకు గుడ్‌బై చెప్పారు.

అప్పుడే ఇంటర్ పూర్తిచేసి ఇంజనీరింగ్ సీటు తెచ్చుకున్న మధుకు పెద్ద యువ రాజావారు పరిచయం అయ్యారు.

ఓ రోజు నాన్నగారితో కలిసి యింటికి వచ్చినప్పుడు

"హల్లో...మధూ! ఇంజనీరింగ్ సీటు వచ్చిందటగా...అదీ...మా కాలేజీలో - కంగ్రాచ్యులేషన్స్! అన్నట్లు...మొదట నువ్వొక్కడివే కాంపస్‌కు రావద్దు. రాగింగ్ వుంటుంది. అందుకని యిద్దరం కలిసే పోదాం. అందరితో పరిచయం చేయిస్తా. నిన్నెవరూ రాగింగ్ చేయకుండా చూస్తా. ముఖ్యంగా యిలా ఆడపిల్లలా సిగ్గుపడకుండా చూస్తా..."

గడగడా యువరాజావారు మాట్లాడుతుంటే కళ్ళప్ప




జీవితంలోని ఉద్రిక్తతలు
మిమ్మల్ని మందగొడిగా
చేస్తున్నాయా?

జీవితం కష్టమైంది. పనిలో ఉద్రిక్తత, ఇంట్లో సమస్యలు. నీ శరీరానికి హాని కల్పించే విధంగా మనసును మలుస్తాయి. దీనితో నిస్పృహతో కూడిన మందగొడితనం, నిర్వీర్యం, మానసికంగా, శారీరికంగా అలసట, నిస్సత్తువ సంక్రమిస్తాయి. కాని ఇప్పుడు ఈ సమస్యలన్నిటికి గట్టి మందు ఉంది. "వైద్యనాథ్- విటా-ఎక్స్". కేవలం రోజూ రెండు మాత్రలు వేసుకోండి. మిమ్మల్ని చూసుకుని మీరే ఆశ్చర్యపడతారు.




బైద్యనాథ్ విటా-ఎక్స్
మరీమరి చురుకుదనానికి-శక్తికి.

అన్ని ప్రముఖ మందుల షాపుల్లో దొరుకుతుంది

MAKERS OF Baidyanath CHYAWANPRASH

B/VITA/87.Te.

## ఆరుద్ర 'దక్షిణ వేదం'



'తిరుక్కురళ్'కు తెలుగు సేత

### 125. స్వగతం

ఒక్కసారి నీవు యోచించి చెప్పుమా
మనసా! నాదు రుజకు మందులున్న.

మరచినట్టి ప్రియుని మరువ జాలవునీవు
వెర్రిమనసా! మనుము వెయ్యి యేండ్లు.

ఇచట నుండి మనసా ఎందుకు వగచేవు
బాధనొసగు వాడు బాధపడడు.

కాంతు జూడ మనుచు కాల్చుకుతినుకండ్ల
వెంట తీసికెళ్ళు వెర్రిమనసా.

విడిచెననుచు నేయి వీడుట పాడియో
వలపు చూపనట్టి వాని మనసా!

కలసి మరల నుందు యలుక తీర్చెదువేళ
కోపపడవు యిపుడు కోపమేల?

కామమైన విడుము కాదేని సిగ్గును
వీటి రెండుతోడ వేగలేను.

చెలుడు నిర్దయుడని తెలిసి తెలిసి వాని
వెంట పడెదవేల వెర్రిమనసా

చెలుడు లోననెపుడు నెలకొని యుండగా
వెలికిపోయి, మనసా! వెదుకనేల?

వలచి విడిచి చనిన వానిని మదినుంచ
మిగిలియున్న సొగసు వగచి వెడును.

గించి చూడడం మధు వంతయింది.

కాలేజీలో చేరిన తరువాత మధు తెలుసుకున్న మొదటి విషయం...ఆరేళ్ళుగా మహారాజ పోషకునిలా ఇంజనీరింగ్ కళాశాలను పోషిస్తున్న ఘనత యువరాజా వారికే దక్కిందన్న విషయం.

మరో నాలుగేళ్ళ తరువాత మధుకంటే ముందు పట్టా పుచ్చుకున్న యువరాజా వారికంటే పురుష లక్షణాన్ని ముందుగా సంపాదించింది మాత్రం మధువే!

కాలగర్భంలో కర్పూరంలా రాజావారు, వారి ఆస్తి హరించిపోవడంతో యువరాజావారు ఓ కంట్రాక్టర్ దగ్గర, చిన్న యువరాజావారు ఓ చిన్న కంపెనీలో టైపిస్ట్‌గా స్థిరపడ్డారు ఉదర పోషణార్థమై.

యువరాజావారిని ఓ ఇంటివారుగా చూడాలనే ఆఖరి కోరిక తీరకుండానే ఆఖరి శ్వాస పీల్చారు రాజావారు. రాణీగారిలో పట్టుదల పెరిగింది- ఎలాగైనా యువరాజావారికి తగ్గ సంబంధం తేవాలని!

మొదటి సంబంధం:

అమ్మాయి చూడముచ్చటగా ముద్దబంతి పూవులా వుంది. చదువుకున్నది ఇంటర్...సరిగమలు పాడగలుగుతుంది. రసహృదయాల్లో మధురిమలు చిందించ గలుగుతుంది. మధ్యతరగతి మందహాసంలా హాయిగా నవ్వింది. కట్నం మాత్రం ఎక్కువ ఇవ్వలేమన్నారు. అమ్మాయి రూపం యువరాజావారి గుండెల్లో మృదంగం పలికించినా, చదువు చాలదనే మిష రాణీగారిని ఒప్పించలేకపోయింది. ఇంజనీరింగ్ చదువుకు తగిన కట్నం రాదనే విషయం బహిర్గతం కాకుండా చేసింది. అబ్బాయిగారు మనసులోని మాట చెప్పలేక పోయారు...ప్చ్...పాపం!

రెండో సంబంధం:

మొదటి అర్హత బి.ఎ. రెండవది పాతిక వేల వరకూ కట్నం ముడుతుంది. ముద్దూ ముచ్చటగా అలక పాన్పుపై అల్లుడిగారికి అలక తీర్చడానికి ముందే మామగారు స్కూటర్ కొని అట్టిపెట్టారు. అమ్మాయి రంగు ఫరవాలేదు. చిన్నతనంలో పోలియోకు గురైన అమ్మాయి కుడి చేతితో అడ్జస్ట్ అయిపోతే చాలు. అంతకంటే అమ్మాయిలో లోపం లేదు.

"చూస్తూ చూస్తూ అవిటి పిల్లను పెద్ద కోడలుగా చేసుకుంటామా...ఎంత డబ్బు ఇస్తే మాత్రం..." రాణీగారి కామెంట్ "పుట్టే సంతానమంతా అవిటిదై పోదూ" అబ్బాయిగారేమీ మాట్లాడలేదు.

మూడో సంబంధం:

అమ్మాయి తండ్రి లాండ్ లార్డ్! నలభై...యాభై వేల వరకూ కట్నం గిట్టుబాటవుతుంది. కానీ అమ్మాయి గోకవరం సంతలో తప్పిపోయిన కాసవరం పిల్లలా వుంటుంది. ఆ కట్టూ...బొట్టూ చూస్తుంటే చదివింది 'నానాకాలం చదువు'. అప్పటికీ కాబోయే మామ హోదాలో అమ్మాయి తండ్రి అన్నాడు 'ఏందో... సెల్లెమ్మ...సదువూ...సదువూ...అని తెగ ఇదైపోతున్నారుగందా! మా అమ్మాయికేం తక్కువ! పెద్ద బాలసిచ్చ పదిసార్లు అట్నుంచి ఇటూ...ఇట్నుంచి అటూ తిప్పేయగలదు...మా అమ్మాయి ఒక్కగానొక్క పిల్ల! ఆస్తంతా ఆ పిల్లదే!"


కాసులవైపు మనసు మొగ్గు చూపించినా ఆ అమ్మాయిని భరించలేమనే నిర్ణయానికి రావడానికి ఎంతోసేపు పట్టలేదు రాణీగారికి...యువరాజావారికి.

'నాన్నా నేనిప్పుడే పెళ్ళి చేసుకోను నాన్నా!' గునుస్తున్న ఆ తల్లిలేని పిల్లను, ఆశల్ని అలాగే వదిలిపెట్టి రావలసి వచ్చింది- యువరాజావారికీ, వారి పరివారానికీ!

నాలుగో సంబంధం:

పట్టభద్రురాలైన తెలివితేటలు ఆ అమ్మాయి ఆకారంపై పనితనం చూపాయి. అల్ట్రా మోడరన్ ఆచారాలూ, ఫేషన్‌లు అడుగడుగునా ఆ కుటుంబంలో కనిపించాయి.

'హల్లో...హౌ డూ యూ డూ...గ్లాడ్ టు మీట్ యూ' అంటూ రిసీవ్ చేసుకుంటున్న ఆ అధునాతన వనితను చూసి యువరాజావారు, రాణీవారు



మీదుమిక్కిలి రాజావారు క్షణకాలం విర్ఘాంతపోయారు.

అలవా పొలవలన్నీ పూర్తయిన తరువాత 'ఉద్యోగం లేని మగవాడూ ఓ మగవాడేనా' అన్న ఆ అమ్మాయి మాటలు యువరాజావారిని మరేయింటి గుమ్మం త్రొక్కనివ్వలేదు...ఉద్యోగం వచ్చేంతవరకూ!

రాజావారి ఆఖరి శ్వాసకు ముందు జరిగిన కథా... కమామిషూ...అది!


యువరాజావారికి పురుష లక్షణం ప్రాప్తించేసరికి మూడు దశాబ్దాలు దాటిపోయాయి.

మళ్ళీ వివాహ ప్రయత్నాలు మొదలయ్యాయి. అదీ...గంగా భగీరథీ సమాను రాలైన రాణీవారి హయాంలో మరో ముత్తైదువ సహకా రంతో...

పురుషులైన యువరాజావారికే సంబంధమూ నచ్చడం లేదు. ఒకమ్మాయికి చదువులేదు. ఒకరికి అందం లేదు. మరొకరికి ఐశ్వర్యం లేదు. వేరొకరికి తమతో సరితూగ అంతస్తు లేదు. యువరాజా వారికి నచ్చితే రాణీగారికి నచ్చడం లేదు. ఆవిడకు నచ్చితే వీరు ఒప్పుకోవడం లేదు. అన్నీ వున్న అమ్మాయి యువరాజా వారి పెళ్ళి అంగట్లోకి రాకుండానే పరాయి సొమ్మై పోతోంది.

ఇంతలో యువరాజావారికి వినబడిందో యం. యల్.ఎ.గారి సంబంధం...

ఆదరాబాదరా పరిగెత్తారు యువరాజావారు. వెనక రాణీగారు...ఆ వెనక ఓ ముత్తైదువా...ఆ వెనుక ఫల




పుష్ప మిఠాయిలతో మరో సర్వెంటు...

అమ్మాయి చక్కగా వుంది. అబ్బాయిగారి మనసులో ఉక్కపోసింది. ఫలితం శరీరంపై చూపింది. చదువు కున్నది ఓ డిగ్రీ! భారీఎత్తున కట్నం యివ్వగలిగిన కుటుంబమే! మరోసారి అమ్మాయి అందం యువరాజా వారి గుండెల్ని గుబగుబ లాడించింది.

ఇంతలో ఉప్పెనలా యం.యల్.ఎ. గారి కంఠం "ప్రజాసేవ చేస్తున్న నేను పైసా రూపంలో కూడా కట్నం యివ్వను. అది నాకు ఆత్మహత్యాసదృశం. అందరికీ ఆదర్శాలు వల్లించి...ఆచరించమని చెప్పేవన్న మీరు చేసేదేమిటని 'వెలెత్తి చూపడానికా...కానీ కట్నం లేకుండా మా అమ్మాయిని చేసుకోడానికి యిష్ట పడితేనే మీ అభిప్రాయం చెప్పండి.'

కుండ బ్రద్దలు కొట్టినట్టు నిర్మొహమాటంగా రాణీ గారితో యం.యల్.ఎ. గారి మాటలు యువరాజా వారిలో నిరాశను రేకెత్తించాయి. కరిగిపోయిన ఆస్తిలో కొంచెమైనా సేకరించుదామని అనుకున్న రాణీగారి గొంతులో పచ్చి వెలక్కాయ అడ్డం పడ్డట్టయింది. యువ రాజావారి కోరికల గుర్రాలకు పగ్గాలు పడ్డాయి.

మరే ఆడపిల్ల తండ్రి యువరాజా వారి యింటి తలుపు తట్టలేదు. నాలుగవ దశాబ్దం యువరాజావారిని నవ్వుతూ పలకరించబోతోంది.

అప్పుడప్పుడూ కథలు, నవలల పేరుతో శృంగార భరిత సాహిత్యాన్ని సరఫరా చేస్తున్న పత్రిక వారపత్రి కలూ...పనిమీద పోతున్న వాడిని సైతం ఆపించి క్షణ కాలం... 'నను చూడు... నా అందం చూడు' అనే అర్థనగ్న చిత్రాలతో రంగు లద్దుకున్న వాల్ పోస్టర్లూ...ఇందుగల మందులేమనే కౌగిళ్ళు... సర్కస్ ఫీట్లు... కుస్తీ పోటీలను తలపింప చేసే హీరో, హీరోయిన్ల శృంగార సన్నివేశాలూ... అనవసరమైనా ప్రేక్షకులకు కనుల విందు చేయించే క్లబ్ డాన్సులు... కేప్ పీస్లలో, శృంగార సన్నివేశాలలో మాత్రమే జీవించే


మినార్ ఫ్యాన్లు – ఎవరైతే మచ్చలేని పనితనమొక్కటే నిజమైన గ్యారంటీగా, నమ్మి కోరుకుంటారో – వారి కోసమే ...!







MINAR
ఇంటిని మైమరపించేది

మినార్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్. 134, 1 వ అంతస్తు, చంద్రలోక్ కాంప్లెక్స్, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003. ఫోన్: 844992, 841341.

తారల స్రాతల తన్మయత్వ దృశ్యాలూ...

ఓహ్...యువరాజావారిలో కసిని రేకెత్తించక పోలేదు...

రాణీవారు కూడా కాలధర్మం చేసిన తరువాత...

ఓ చలిరాత్రి...

వరాలు జివ్వుమనిపించే రాత్రి...ఓ చెలి కావలసిన రాత్రి...

మల్లెలు గుప్పుమంటున్న పిల్లగాలిలో...మల్లె దండల మెరక వీథిలో మాసిపోయిన పందిరి మంచంపై...మత్తెక్కించే మదన కదన కుతూహల కాలెండర్ల సమక్షంలో యువరాజావారు తన కోర్కెల తాపం వదిలించుకున్నారు.

తరువాతగానీ తెలియలేదు...యువరాజావారికి... తన తాపంతోపాటు సర్వం కోల్పోయామని!


కొన్నాళ్ళకు తేటతెల్లమైంది- తాము తండ్రినయ్యే అర్హత కోల్పోయామని!

డబ్బే ధ్యేయంగా వివాహం చేసుకున్న చిన్న యువ రాజావారికి చట్టబద్ధమైన సంతానం పుట్టే అవకాశం లేదని తేలిపోయింది. మరి వారి వంశం నిర్వంశం అయి పోవాలా...ఆ యింటి పేరుగలవారు వుండనే వుండరా!

దాని ఫలితమే ఈ రోజు మాట్రిమోనియల్ కాలమ్‌లో ఈ విచిత్రమైన వివాహ ప్రకటన!

తాపీగా కథ ముగించి సిగరెట్ వెలిగించాను.

"ఇంత వరకూ చక్కని కథ చెప్పారు గురువు గారూ! యువరాజావారి పేరు, చిరునామా, వగైరా..."



ఆలోచిస్తూనే ప్రకటనను పరిశీలిస్తున్నాడు.

"కథలోని "మధు...మాధవరావు...ఒకటే గదూ...మాధవరావు గురువుగారూ" నావైపు చూశాడు.

చిరునవ్వు నవ్వడం నా వంతయింది.

"కుర్రవాడు ఇంజనీర్...మంచి జీతం తెచ్చు కుంటున్నవాడు. అయితే యువరాజావారు కూడా మన మధ్యనే ఎక్కడో వుండాలి."

సుబ్బారావు ఊహకు అందడం లేదు- ఎంత ప్రయత్నం చేసినా.

"చిన్న హింట్ యిస్తే చాలు సార్ అల్లుకుపోతాను."

"అంత ఘనుడవని నాకు తెలుసు సుబ్బారావ్! అందుకే...అది సస్పెన్స్!"

"ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్‌ను మించిపోయారే...నేనెవరికీ చెప్పనంటే చెప్పను... యువరాజావారి పేరు చాలు... నన్ను సస్పెన్స్‌లో చంపకండి. మధ్యాహ్నం హాయి క్షేమ హాయిగా పని చేసుకోవాలంటే...ప్లీజ్ దయచేసి..."

"నీకూ, నాకూ తప్ప మూడో వ్యక్తికి తెలియ కూడదు. అలా అని ప్రామిస్ చేస్తేనే..."

అంటూండగానే...నా చేతిలో చేయి వేశాడు సుబ్బారావ్!

"నా మీద ఒట్టు...గురువుగారూ..."

"ఎవరో కాదు మన జె.ఇ. అన్నయ్య"

తెల్లబోయి నోరు వెళ్ళబెట్టి చూస్తున్న సుబ్బారావు నేను బిల్ చెల్లించి బయటపడడం కూడా గమనించే స్థితిలో లేదు.

## వాస్తు వ్యాస పరంపర

### ఆగ్నేయాన నీళ్ళు వుంటే?

వాస్తు శాస్త్రంలో ఈ జలాశయాలు ఉన్న దిక్కులను అనుసరించి ఫలితాలు చెప్పబడ్డాయి.

ఏ ఇంటికయినా సమీపంలో తూర్పువైపు తటాకముకాని కోనేరు కాని ఉండరాదు. పుత్ర సంతానానికి తూర్పు చెరువు చెరుపు చేస్తుంది.

ఆగ్నేయమూలలో జలాశయం ఇంటిని అగ్నికి ఆహుతి అయ్యేట్టు చేస్తుంది.

ఇంటికి దక్షిణదిశలో చెరువు శత్రువుల మూలంగా ఇబ్బంది పాలయ్యేట్లు చేస్తుంది.

నైఋతి దిశలో జలాశయం వుంటే స్త్రీలతో పోట్లాడాల్సి వస్తుంది.

పడమర దిశలో జలాశయం స్త్రీల శీలం మీద దెబ్బ కొడుతుంది.

ఇంటికి వాయువ్యమూలలో దగ్గరలో జలాశయం వుంటే ఇంట్లో వాళ్ళు దారిద్ర్యాన్ని ఎదుర్కోక తప్పదు.

ఏ ఇంటికయినా, ఏ దేవాలయానికయినా ఉత్తర దిశలో వున్న జలాశయం ఇంట్లోని వాళ్ళకూ, ఆ దేవుడికే ధనవృద్ధిని కలగచేస్తాయి. అదే విధంగా ఈశాన్య మూలలో చెరువు కూడా అభివృద్ధినిస్తుంది.

బాసరలో దేవాలయ ప్రహరీ గోడను ఆనుకొని తూర్పులో సగభాగం నుంచి, ఆగ్నేయం, దక్షిణ దిశలో కొంత మేర ఆక్రమిస్తూ జలాశయం త్రవ్వబడి వుంది. దీన్ని వాస్తు శాస్త్రం ఒప్పుకోదు. ప్రభుత్వం వాళ్ళు కొంత శ్రద్ధ చూపి ఆ కోనేరును మూయిస్తే బాసర దేవాలయాభివృద్ధికి ఎంతో దోహదం చేసిన వాళ్ళవుతారు.

తిరుపతి శ్రీ వేంకటేశ్వరాలయానికి సరిగ్గా ఈశాన్యంలో కోనేరు ఉండడం దానిని నిర్మించిన వారి శాస్త్ర పటిమను తెల్పడంతో పాటు శ్రీవారికి ఏర్పడుతున్న భోగభాగ్యాలను పెంపొందిస్తోంది. దేవాలయం దినదిన ప్రవర్ధమానమవడానికి దోహదం చేస్తోంది ఈ జలాశయం కూడా. ఇదే విధంగా శ్రీశైలంలో కూడా ఈశాన్యంలో కోనేరు ఏర్పాటు చేయబడి వుంది. అదే కాళహస్తిలో చూస్తే గుడికి పడమర వైపు ప్రవహిస్తున్న నది ఆ ఆలయానికి భాగ్యాన్ని సమకూర్చలేకపోవడానికి ఎంతో దోహదం చేస్తోంది.

ఇక నీటి ప్రవాహపు వాలు గురించి చూద్దాం.

ఇతరుల ఇళ్ళల్లోంచి బయటకు వచ్చిన నీరు, వాడుక నీరు కానీ, వర్షపునీరుకాని మన స్థలంలోకి రాకూడదు. అలా రావడం తగవులాటలకు దారి తీస్తుంది. ఇంట్లో నివసించేవారికి హాని కలిగిస్తుంది.

మన ఇంటిలో నుంచి వాడుక నీరు కానీ, వర్షపు నీరు బయటకు పోయిన దిశను బట్టి ఫలితాలు ఇలా వుంటాయి.

నీటి వాలు తూర్పు దిశ వైపుకున్న అనగా మన ఇంటిలో నుంచి నీరు తూర్పు వైపు నుంచి బయటకు వెళ్ళిన సంపద అభివృద్ధి చెందుతుంది. గృహావరణ నుంచి నీరు ఆగ్నేయ మూల నుంచి బయటకు వెళ్ళిన సంతానమునకు హాని కలుగుతుంది. నీరు దక్షిణ దిశగా బయటకు వెళ్ళిన స్త్రీలకు మంచిది కాదు. నైఋతి నుంచి నీరు బయటకు వెళ్ళిన ధనహాని, మరణము సంభవిస్తాయి. పశ్చిమము నుంచి నీరు బయటకు వెళ్ళిన ఐశ్వర్య హాని కలుగుతుంది. వాయువ్య మూల నుంచి నీరు బయటకు పారిన శత్రువులు ఎక్కువవుతారు. ఉత్తరము వైపు నుంచి నీరు బయటకు పారిన శుభ ఫలితాన్నిస్తుంది. ఈశాన్యము నుంచి నీరు బయటకు వెళ్ళిన అన్ని విధాలా శుభఫలితాన్నిస్తుంది. కాబట్టి ఇంటి నుంచి నీరు తూర్పు, ఈశాన్యం, ఉత్తరం వైపుల నుంచి మాత్రమే బయటకు వెళ్ళాలి. అందువల్ల ఆయా దిశల వైపుకు వాలు ఉంచి ఫ్లోరింగ్ చేయించుకొని ఆయా దిశల్లో మాత్రమే తూములు ఏర్పాటు చేసుకోవాలి. మిగిలిన మూలలు, దిక్కుల్లో నీటిప్రవాహము ఏ విధంగానూ సత్ఫలితాన్నివ్వదు.

—"పాదిల"